05ATP27_05ATP27.qxd 17-02-2024 PM 11:29 Page 1



# కర్ణాటక వార్తలు

## ప్రజాస్వామ్యాన్ని రక్షించండి కాంగ్రెస్‌ను గెలిపించండి

### - మంగళూరు సభలో మల్లికార్జునఖర్గే



మంగళూరు సహ్యాద్రి మైదానంలో జరిగిన కాంగ్రెస్ బృహత్ సభలో ఖర్గే ప్రసంగం

**మంగళూరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త ప్రతినిధిః**
దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలంతా కాంగ్రెస్‌ను గెలిపించిలోక్‌సభలో అతి ఎక్కువసీట్లు గెలిపించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపిచ్చారు.ఆయన శనివారం కోస్తాజిల్లా మంగళూరులో కాంగ్రెస్‌పార్టీ నిర్వహించిన బృహత్ బహిరంగ సభలో మాట్లాడారు.ప్రధాని మోదీ దేశంలోనికార్యాంగాన్ని,శాసకాంగాన్ని న్యాయాంగాన్ని కంట్రోల్ చేస్తూ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు.ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో మోదీ గెలిస్తే దేశంలో ఇక ప్రజాస్వామ్యం బతికిబట్టకట్టలేదని చెప్పారు.నియంతగా మారిఅన్నిటిని అపోశన తీసుకుంటారని హెచ్చరించారు.దేశప్రజల ముందు ఇపుడు ప్రజాస్వామ్యాన్ని రక్షించాలా లేదా మతోన్మాదాన్ని గెలిపించాలా అనే రెండు ప్రశ్నలు ఉన్నాయని చెప్పారు.మోదీకి ఓటమి భయంతో ఇతరపార్టీల నాయకులను బిజెపికు ఫిరాయింపు చేస్తున్నారని ఆరోపించారు. ఇలా ఎంతమంది నాయకులను ఫిరాయింపు చేస్తారో చెప్పాలనిడిమాండ్ చేశారు.సభలో కెపిసిసి అధ్యక్షుడు డికె.శివకుమార్ మాట్లాడుతూ మంగళూరు జిల్లా కోస్తాజిల్లాల్లో ఈసారిమార్పుగాలులు జోరుగా వీస్తున్నాయని చెప్పారు.ప్రజాస్వామ్య సంరక్షణ ఇక్కడ నుంచే జరగాలని ప్రజలను కోరారు.బిజెపి పరిపాలనలో రాష్ట్ర కోస్తా జిల్లాలు అన్నిఅభివృద్ధిను కోల్పోయి చీకటిపాలయ్యిందని చెప్పారు.ఈసారి లోక్‌సభఎన్నికల్లో కాంగ్రెస్ 20సీట్లను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలు మా సంక్షేమ పథకాలను ఆదరిస్తున్నారు.అయిదేవ్రేళ్ల బిగిస్తే పిడికిలి అవుతుంది.అయిదు గ్యారంటీ స్కీములు కాంగ్రెస్‌ను గెలుపు తీరాలకు చేరుస్తాయన్నారు.కమలం చెరువులో ఉంటే మంచిది,వరికంకులు పొలంలో ఉంటే మంచిది.అయిదువ్రేళ్ల దానధర్మాలకు మేలనిపెద్దలు చెప్పారు.దీనిని పాటించి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.ప్రతిపక్షాలు ఏకమైన మేము అయిదు సంవత్సరాలుపరిపాలిస్తాము.మమ్మల్ని ఎవరూఏమీ చేయలేరని అన్నారు.చీలికవాదులకు ఓటర్లు బుద్ధి చెబుతారన్నారు.సభలో సిఎం,సిద్దరామయ్య,కాంగ్రెస్ ఇంఛార్జీ రణదీప్ సూర్జేవాలా,మాజీ సిఎం వీరప్ప మొయిలీ పలువురు మంత్రులు పాల్గొన్నారు.

## విజయపుర జిల్లాలో చెరువులకు ఆలమట్టి నీరు

### - మంత్రి ఎంబి పాటిల్

**విజయపుర(బీజాపూర్).ఫిబ్రవరి17,ప్రభాతవార్త ప్రతినిధిః**
విజయపుర జిల్లాలోని ప్రముఖ చెరువులు నీటిలేక ఎండిపోవటంతో ఆలమట్టి రిజర్వాయర్ నుంచి నీటిని మళ్లించి చెరువులను భర్తీ చేస్తామని జిల్లా ఇంఛార్జీ మంత్రిభారీ పరిశ్రమలశాఖ మంత్రి ఎంబి.పాటిల్ చెప్పారు.ఆయన తన సొంత నియోజకవర్గంలోని భూతనాళ చెరువు వద్దనీటి సేకరణ పనులను శనివారం పరిశీలించారు.ఈసారి బడ్జెట్‌లో ముఖ్యమంత్రి చెరువులకు నీటిని నింపే కార్యక్రమాలకు భారీగా నిధులు కేటాయించారని అన్నారు.సిఎం ప్రవేశపెట్టిన బడ్జెట్ సకల జనుల సంక్షేమంతో ఉందన్నారు.గతంలో సిద్దరామయ్య ప్రభుత్వం ఓటర్లకు 89హామీలను ఇచ్చి అయిదు సంవత్సరాల్లో వాటిని నెరవేర్చారని చెప్పారు.బిఎస్.యడ్యూరప్ప సిఎంగా 600లకు పైగా ఎన్నికల హామీలను ఇచ్చి కనీసం పదిశాతం హామీలను నెరవేర్చలేదనిఆరోపించారు.మా ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన అన్ని కార్యక్రమాలకు నిధులు కేటాయింపులు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సుస్థిరంగా ఉందని రుజువుచేసిందన్నారు.విపక్షాలు చేసే ఆరోపణల్లో నిజం లేదని ఖండించారు.

## గదగ జిల్లాలో చెరువుల్లో చేపలు మృతి

### ః విషప్రాశన జరిగిందని స్థానికుల ఆరోపణ

**గదగ,ఫిబ్రవరి17,ప్రభాతవార్త ప్రతినిధిః**
గదగ జిల్లా గదగ పట్టణంలోని ప్రముఖ చెరువు భీష్మకెరె లో శనివారం వేలాది చేపలు చచ్చిపడి ఒడ్డుకు కొట్టుకు రావటంతో స్థానికులు బెదిరిపోయారు.భీష్మకెరె మంచినీటి చెరువుగా పేరుమోసింది.ఇదిన్యాయశాఖమంత్రి హెచ్‌కె.పాటిల్ సొంత నియోజకవర్గం.ఈచెరువులో పలువురు జాలర్లు సర్కారు సాయంతో చేపలపెంపకం చేపడితే దీనిని సహించలేక దుండగులు చెరువులో విషాన్ని కలిపి చేపల మృతికి కారకులయ్యారని స్థానికులుఆరోపించారు.పోలీసులు ఈమేరకు కేసు దాఖలు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## కెఆర్‌ఎస్ వద్ద బేబిగుట్ట తవ్వకాలు ఆపాలి

### ఃరైతుసంఘం డిమాండ్ ఆందోళన

**మండ్య,ఫిబ్రవరి17,ప్రభాతవార్త ప్రతినిధిః**
మండ్య జిల్లాలోని కృష్ణరాజసాగర్ డ్యాం సమీపంలో గ్రానైట్ తవ్వకాలకు జరుగుతున్న ట్రయల్‌బ్లాస్టలను రైతులు తీవ్రంగా ఖండిస్తున్నారు.కావేరి నదిపై కెఆర్‌ఎస్ వద్ద నిర్మించిన జలాశయంమైసూరు,మండ్య జిల్లాల రైతులకు జీవనాడిగా ఉందని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఎఎల్.కెంపెగౌడ చెప్పారు.ఆయనశనివారం మండ్యలో ఈమేరకు జిల్లాధికారులను రైతు నేతలతో భేటీచేసి విలేకరులతో మాట్లాడారు.మండ్యజిల్లాలోని బేబిబెట్ట వద్ద తరచుగా ట్రయల్‌బ్లాస్ట్ జరుగుతుందని రైతులంతా ఆందోళనతో ఉన్నారని చెప్పారు.గతంలో ప్రభుత్వం అక్కడి కెఆర్‌ఎస్ పరిధిలోని పదికిలోమీటర్లలోపు ఎలాంటి గనులతవ్వకాలను జరపకూడదని నిషేధం విధించిందన్నారు.బాంబుల మోతతో కెఆర్‌ఎస్ పరిసరాలు దద్దరిల్లి పోతున్నాయి.వెంటనే అధికారులు చర్యలు తీసుకుని అక్రడ గనులతవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.గగనుల తవ్వకాలు నిలిపండి.బేబిబెట్టను రక్షించండి అనే ఆందోళనజరుపుతామని రైతు నాయకులు చెప్పారు.

## బెంగళూరులో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**బెంగళూరు,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త ప్రతినిధి ః**
బెంగళూరులోని మైకోలేఔట్ పోలీస్ స్టేషన్‌లో సేవలందిస్తున్న మహిళా కానిస్టేబుల్ శనివారం ఆత్మహత్య చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామనగర జిల్లా ద్యావసంద్ర గ్రామానికి చెందిన మంజుళ(29) కొద్ది సంవత్సరాలుగా మైకోలేఔట్ స్టేషన్‌లో పోలీసు సేవలు అందిస్తోంది.ఆమె ఈ వేకువజామున తన క్వార్టర్స్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.ఆత్మహత్యకు నికరమైన కారణాలు తెలియటం లేదని పోలీసులు చెప్పారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తుప్రారంభించారు.

## చిక్కమగళూరులో ప్రముఖ నక్సల్ నాయకుడు అరెస్ట్

**చిక్కమగళూరు,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త ప్రతినిధిః**
కర్ణాటక మల్నాడ్ ప్రాంతంలో చాలకాలం నుంచి తప్పించుకుతిరుగుతున్న ప్రముఖ మావొయిస్ట్ నాయకుడు సురేష్ (45) ను పోలీసులు అరెస్ట్ చేశారు.ఆయన మల్నాడ్ ప్రాంతంలోనిచిక్కమగళూరు, శివమొగ్గ,కారవార, హాసన్,కొడగు,మంగళూరు,ఉడుపి జిల్లాల్లో నక్సల్ ఉద్యమాన్ని నిర్మించేందుకుపనిచేశారు.ఈయనపై పలుకేసులు ఉన్నాయి.పది సంవత్సరాల ఈయన అండర్‌గ్రౌండ్‌లో ఉన్నారు.ఆరోగ్యం బాగోలేకకేరళ జిల్లా కన్ననూరులో సర్కారు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే చిక్కమగళూరు జిల్లా పోలీసులు ఇవాళ సురేష్‌ను అరెస్ట్‌చేశారు.గతంలో ఇదే జిల్లాలో మెణసినహాడ్య గ్రామం వద్ద జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో నక్సల్ నాయకుడుసాకేత్‌రాజన్ మృతి చెందిన విషయం విదితమే.ఇటీవల కాలంలో మల్నాడ్ ప్రాంతానికి చెందిన పలువురు మాజీ నక్సల్‌నాయకులు ప్రభుత్వానికి లొంగిపోయారు.

## తుమకూరు సీటు ఇస్తే గెలిపిస్తాను

### ః మాజీ మంత్రి వి.సోమణ్ణ

**తుమకూరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త ప్రతినిధిః**
తుమకూరు లోక్‌సభ సీటులో పోటీ చేయాలని తాను బిజెపి అధిష్టానాన్నికోరినట్లు పార్టీ అనుమతిస్తే గెలుపు సాధిస్తానని మాజీ మంత్రి వి.సోమణ్ణ చెప్పారు.ఆయన శనివారం తుమకూరు పట్టణంలో విలేకరులతో మాట్లాడారు.నిరుడు విధానసభ ఎన్నికల్లో రెండుచోట్ల పోటీచేసి ఓటమి చెందాను.దీంతో తనకు సామారితనం అలవాటు అయ్యిదని చెప్పారు.తుమకూరులో పోటీ చేసేందుకు దళపతి దేవెగౌడ ఆశీస్సులు కూడా తీసుకున్నట్లు చెప్పారు.తాను ఏనాడు జెడిఎస్ నాయకత్వాన్ని విమర్శించలేదని చెప్పారు.తన రాజకీయ గురువు దేవేగౌడ అనిగుర్తుచేసుకున్నారు.కమలనాథులు కరుణిస్తే తుమకూరు సీటులో పోటీ చేస్తానని అన్నారు.లింగాయత నాయకుడిగా సోమణ్ణతుమకూరు జిల్లాల్లో సిద్దగంగా మఠంతో మంచి సంబంధాలు పెట్టుకున్నారు.ఇది ఆయన్ని గెలుపు తీరం చేరుస్తుందనిఆశాభావంతో ఉన్నారు.

## బెంగళూరులో పది కారిడార్లలో బస్సుల సంచారానికి ప్రత్యేర లైన్లు

**బెంగళూరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త ప్రతినిధిః**
బెంగళూరు నగరంలో వాహనాల ట్రాఫిక్ రద్దీను నివారించిప్రజలు సులభంగా సంచరించేందుకు వీలుగా బృహత్ బెంగళూరు మహానగర పాలికె పది కారిడార్లో బస్సుల సంచారంకోసం ప్రత్యేక లేన్లు ఏర్పాట్లు చేయనుంది.నగరంలో ఈమేరకు శనివారం బిబిఎంపి అధికారులు విలేకరులతో మాట్లాడారు.సుమారు 86 కిలోమీటర్ల పరిధిలోని రహదార్లలో బిఎంటిసి భారీ వాహనాలు సంచారానికి ప్రత్యేక లేన్లు ఏర్పాటుచేస్తారు.బస్సుల వెళ్లే రహదారి ప్రాంతంలో ఏ ఇతర వాహనాలకు ప్రయాణించే వీలు ఉండదు.దీనివలన బస్సులుత్వరగా గమ్యస్థానాలకు చేరుకుని ప్రయాణీకుల ఇబ్బందులను నివారిస్తాయని చెప్పారు.నగర విస్తరణలో భాగంగా ఈ కొత్తలైన్లు అమల్లోకి రానున్నాయి.బెంగళూరులో బిఎంటిసి 6500కు పైగా వివిధ మోడల్ బస్సులను నడుపుతోంది.

## బెంగళూరు శివార్లలో త్రాగునీటికి కటకట

**బెంగళూరు,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త ప్రతినిధిః**
బెంగళూరులో వేసవి ప్రారంభానికి ముందే పలుచోట్ల త్రాగునీటికి కటకట ఏర్పడింది.బెంగళూరు తూర్పు ప్రాంతంలోని బొమ్మసంద్ర విధానసభ నియోజకవర్గంలోని బేగూరు ఏరియాలోప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు.ఈ ప్రాంతంలో వారానికి ఒకసారి గంటసేపు త్రాగునీటిని విడుదల చేయటంతో ప్రజలు దిననిత్యం అవసరాలకు నీరులేక అల్లాడిపోతున్నారు.పలు కాలనీల్లో తీవ్రమైన నీటి ఎద్దడి రాగా ప్రజలు స్థానిక సంస్థల అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం కనిపించటం లేదని ఫాతిమాబీ అనే మహిళచెప్పింది.ఇక్కడ రెండు సంవత్సరాల కిందట కావేరి ఇస్తామని కాలవలు తవ్వి ఇంతవరకు నీటి కనెక్షన్లు ఇవ్వలేదనినివాసులు వాపోయారు.అధికారులు ఇకనైనా కళ్లు తెరచి ప్రజలకు త్రాగునీటిని అందించాలని కోరారు.

## బెంగళూరులో వాహనాలకు హెచ్‌ఎస్‌ఆర్పీ ప్లేట్లు

### ః సైబర్ నేరగాళ్లుతో జాగ్రత్త

**బెంగళూరు,ఫిబ్రవరి17,ప్రభాతవార్త ప్రతినిధిః**
బెంగళూరులో కోటి పదిలక్షలకు పైగా వాహనాలు ఉండటం,వీటికి మరోమూడునెలల్లోగా హైసెక్యూరిటి సెక్యూరిటి రిజిస్టర్ ప్లేట్లను బిగించాలని ఆదేశాలు వెలువడటంతో వాహనదారులుఇబ్బడిముబ్బడిగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు దిగారు.దీంతో సైబర్‌నేరగాళ్లు తమ చాకచక్యాన్ని చూపి నకిలీ మొబైల్ రిజిస్టర్‌యాప్‌లను చరవాణిలకు పంపుతుండటం పట్ల సైబర్‌క్రైం పోలీసులు హెచ్చరించారు.నగరంలో శనివారం ఒక ద్విచక్రవాహనదారుడు తన మొబైల్‌కు వచ్చిన నకిలీ రిజిస్ట్రేషన్ యాప్ క్యూఆర్ కోడ్‌ను వత్తి వేలాది రూపాయలను నిమిషాల్లోకోల్పోయాడు.దీంతో సైబర్ పోలీసులు అప్రమత్తమై నగర వాహనదారులు ఎలాంటి క్యూఆర్ కోడ్‌లను తాకవద్దనిహెచ్చరించారు.ఒకవేళ ఎమరుపాటుతో ఈ కోడ్‌ను తాకితే తమకు తెలియకుండానే తమ బ్యాంక్ ఖాతాలనుంచి నగదుకోల్పోతారని హెచ్చరికలు చేశారు.

## అభయ హస్తం పెన్షన్ 500 రూపాయలు

**అగళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**
వృద్దాప్య పెన్షన్ పొందేవారు అభయహస్తం పెన్షన్‌నుకూడా తీసుకోవ డానికి అర్హులని ఏపిఎం సురేష్ అన్నారు. 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలవరకు ఈపెన్షన్ పొందేవారినుంచి 50 సంవత్సరాల అనంతరం 367 రూపాయలు సంవత్సరానికి కట్టించుకోవడంతోపాటు 18 నుంచి 50 సంవత్సరాల వరకు సంవత్సరానికి 20, 30 రూపాయల ప్రకారం కట్టించుకుని ఆ డబ్బును పొదుపు చేసి దానికి వడ్డీ వేసి ఈ అభయ హస్తం పెన్షన్‌ను పంపిణీ చేస్తున్నట్లు ఏపిఎం తెలిపారు. ప్రస్తుతం మండలంలో 113 మందికి మాత్రమే అభయ హస్తంపెన్షన్ వస్తోందని తెలిపారు.

## కార్పోరేట్ విద్యా సంస్థల ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి

### - ఏఐఎస్‌ఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం దగ్గర ధర్నా

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**
అనంతపురం నగరంలో కారో ప్రేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని నగరంలో ఏర్పాటు చేసిన విద్యా సంస్థల ప్రచార ప్లెక్సీలు తొలగించాలని ఈరోజు ఏఐఎస్‌ఎఫ్ అనంతపురం నగర సమితి ఆధ్వర్యంలో డిఈఓ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహా య ఆదవ్ నగర అధ్యక్ష, కార్యదర్శిలు మంజునాథ్, ఉమా మహేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు మాయమాటలు చెప్పి ముందస్తుగా అడ్మిషన్లకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చందు నగర ఉపాధ్యక్షులు హరికృష్ణ, రారాజు సహాయ కార్యదర్శిలు వంశీ హర్షనాయకులు ప్రసన్న సునీల్‌ప్రశాంత్, జగదీష్ ఉమా తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారి వీరశైవ విద్యావర్ధక సంఘం ఎన్నికలు.....

### - మహేంద్రకుమార్‌చే నామినేషన్ దాఖలు



వీరశైవ విద్యావర్ధక సంఘం ఎన్నికల నేపథ్యంలో పాత్రికేయుడు మహేంద్రకుమార్ నామినేషన్ అందజేస్తున్నప్పటి దృశ్యం

**బళ్లారి, ఫిబ్రవరి17, ప్రభాతవార్త;**
జిల్లాలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా ఉన్న వీరశైవ విద్యావర్ధక సంఘం కార్యవర్గసమితి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు సంఘం సభ్యులుగా ఉన్న అనేకమంది యువకులు ఆసక్తి చూపారు. నగరంలోని పాత్రికేయుడు వీరశైవ సమాజానికి చెందిన యువ నాయకుడు హెచ్‌ఎం మహేంద్రకుమార్ యువక బృందం నగరేతర అభ్యర్థిగా శనివారం నామినేషన్ దాఖలు చేశారు. వీరశైవ విద్యావర్ధక సంఘం ఎన్నికలాధికారి ఎన్.పి.లింగన్నగౌడ నామినేషన్ స్వీకరించారు. నామినేషన్ సమర్పించి మీడియాతో మాట్లాడిన మహేంద్రకుమార్ సంఘం జీవితకాల సభ్యులు ఈసారి కొత్తవారిని కార్యవర్గసమితికి తీసుకోనున్నట్లు తాను యువక బృందం నగరేతర అభ్యర్థిగా నామినేషన్ సమర్పించినట్లు సంఘం అభివృద్ధి, ఉత్తమ పాలన, సిబ్బందిలోని ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశ్యం కలిగి ఉన్నట్లు సంఘం సభ్యులందరి మద్దతు లభిస్తున్నదన్న విశ్వాసం ఉన్నదన్నారు. పాత్రికేయుడిగా, అనువాదకుడిగా 25 సంవత్సరాలపాటు పత్రికా రంగంలో సేవలు అందించినట్లు తెలిపారు. కొట్టూరుస్వామి ఉపాధ్యాయుల శిక్షణ మహావిద్యాలయం పాలకమండలి సభ్యుడిగా, శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా, ఎస్.జి.కళాశాల పాలకమండలి సభ్యుడిగా, జనతాబజార్ డైరెక్టర్‌గా వివిధ సంస్థల సభ్యుడిగా విద్య, వివిధ రంగాల్లో క్రియాశీలకంగా సేవలందించినట్లు చెప్పారు. ఈ సందర్భంలో కల్గుడి మంజునాథ్, ఖేని బసవరాజ్, జనతాబజార్ అధ్యక్షుడు జి.నీలకంఠ, జె.మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల సంచార కమిషన్ ఏర్పాటుపై హర్షం



కర్ణాటక సంచార ఆదివాసీ మహాసభ జిల్లాధ్యక్షుడు వై.శివకుమార్

**బళ్లారి, ఫిబ్రవరి17, ప్రభాతవార్త;**
ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 2024-25 బడ్జెట్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన సంచార ప్రజల అభివృద్ధికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం అభినందనీయమని కర్ణాటక సంచార ఆదివాసీ మహాసభ జిల్లాధ్యక్షుడు వై.శివకుమార్ తెలిపారు. ఈ మేరకు పత్రికా ప్రకటనలో ఈ మేరకు తెలిపిన ఆయన నిలువ నీడ లేకుండా ఊరూరా తిరుగుతూ చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం దుర్భరంగా గడుపుతున్న సంచారజాతుల ప్రజల సంక్షేమం కొరకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారని, వారిలో ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు అలేమారి ఉత్సవాన్ని జరపనున్నట్లు సీఎం పేర్కొనడం హర్షణీయమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా సంచారజాతులకు చెందిన నాయకులు ప్రత్యేక కమిషన్ కోసం పోరాటం చేశారని, స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు గడిచినా ఏ ప్రభుత్వం శోషితుల ధ్వనికి శక్తి నింపలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సామాజిక న్యాయం కల్పించడంలో ప్రముఖ పాత్ర వహించారని ఇందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్రకు కూడా కృతజ్ఞతలు చెబుతున్నట్లు పేర్కొన్నారు.

## పిల్లల చట్టాలను సక్రమంగా అలమయ్యేలా చూడాలి

### - కర్ణాటక రాష్ట్ర పిల్లల హక్కుల రక్షణ కమిషన్ శశిధర్ కోసంబి



అధికారుల సమావేశంలో ప్రసంగిస్తున్న కర్ణాటక రాష్ట్ర పిల్లల హక్కుల రక్షణ కమిషన్ సభ్యుడు శశిధర్ కోసంబి

**బళ్లారి, ఫిబ్రవరి17, ప్రభాతవార్త;**
పిల్లలపై జరుగుతున్న దౌర్జన్యాలు, బాల్యవివాహం, బాలకార్మిక పద్ధతి కేసులు పెరుగుతున్నాయి. వాటి నియంత్రణకు చట్టాలు ఉన్నాయి. అధికారులు పిల్లల హక్కులు, చట్టాలను తెలుసుకొని పూర్తిగా అమలయ్యేలా చూడాలని కర్ణాటక రాష్ట్ర పిల్లల హక్కుల రక్షణ కమిషన్ సభ్యుడు శశిధర్ కోసంబి తెలిపారు. వివిధ ప్రభుత్వశాఖల సంయుక్తాధ్వర్యంలో పిల్లల హక్కులు, వివిధ చట్టాల గురించి జిల్లా, తాలూకా, గ్రామస్థాయి అధికారులకు జెడ్పీ సభా భవనంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సును ప్రారంభించి మాట్లాడారు. పిల్లల హక్కుల రక్షణ, బాల న్యాయచట్టం ముఖ్య ఉద్దేశ్యంగా పెట్టుకొని అందరూ తమతమ విధులను తెలుసుకొని బాధ్యతతో కర్తవ్యం నిర్వహించినప్పుడే చట్టాల అమలవుతాయన్నారు. పిల్లల హక్కుల రక్షణ, పిల్లలకు సంబంధించిన చట్టాల అమలుకు స్త్రీ, శిశు సంక్షేమశాఖ, పోలీసుశాఖలతో పాటు సంబంధిత శాఖలు సమన్వయంతో కార్యం నిర్వహించాలని, పిల్లల చట్టాలను ఆచరణలోకి తెచ్చేందుకు అన్నిశాఖల సహకారం అత్యావశ్యకమని చెప్పారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో మైనర్ బాలికలు గర్భం దాల్చుతుండడం ఆందోళనకర విషయమని, బాల న్యాయచట్టం, బాల్యవివాహ నిషేధ చట్టం గురించి సంబంధిత శాఖలు విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయ్‌కుమార్ జిల్లావ్యాప్తంగా పిల్లల చట్టాలను ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా గ్రామీణ ప్రాంతాల్లో వీధి నాటకాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు, గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంలో పిల్లల సంక్షేమసమితి అధ్యక్షులు విజయలక్ష్మి, జిల్లా పిల్లల రక్షణాధికారి రామకృష్ణనాయక్, జిల్లా, తాలూకాస్థాయి వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో బాల్య వివాహాలు అరికడదాం

**శెట్టూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**
జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశృాఖ, ఐసిడిఎస్ పిడి డాక్టర్ బి.యన్.శ్రీదేవి వీరి ఆదేశాల మేరకు శనివారంశెట్టూరు కెజిబివిలో బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల్య వివాహాల నిలుపుదల రూల్స్ 2023, జీవో ఎంఎస్ నెంబర్ 31, 39 గురించి బాల్య వివాహాలు, బాలలపై జరిగే లైంగిక దాడులు, నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహజంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి నుంచి జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్.మంజునాథ్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు అన్న సామాజిక రుగ్మత వలన చిన్న బాలికల భవిష్యత్తు అంధకారంలో పడిపోతోందని ఒక్క మొక్క ఎదుగుదలకు మనము ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాం మొక్క బలంగా ఆరోగ్యంగా ఎదిగాక మనం దాని నుంచి కాయలు పళ్లుఆశిస్తామని అలాంటి చిన్న పిల్లలకు ఎదిగి ఎదగకుండా బ్యా వివాహాలు జరిగిపోతున్నాయన్నారు. కెజిబివి ఎస్ఓ లలితమ్మ మాట్లాడుతూ.. నారి శక్తి తలుచుకుంటే సాధ్యం కాని దంటు ఏదీ ఉండదు, పిల్లలహక్కులను కాపాడటానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి మనమందరం కూడా ముందుకు రావడం మన కెబివిలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రొటెక్షన్ చంద్రకళ, మహిళా పోలీస్ బేబి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హిందీ టీచర్ బి.వాణి, సోషల్ టీచర్, జి.వెంకటలక్ష్మి, ఏఎస్ఎం బి.నాగమణి, కెజిబివి సిబ్బంది పాల్లలు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**పావగడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**
పావగడ పట్టణ సమీపంలో కుర్లపల్లి గేటు వద్ద 350 లక్షల వ్యయంతో మహిళా డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి శనివారం స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యాభ్యాసానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత నివ్వాలని అందరూ విద్యావంతులైనప్పుడే అన్ని రంగాలలోనూ అభజవృద్ధి చెందుతామన్నారు. త్వరలోనే పావగడలో డిప్లమా కాలేజ్, మ ఇనీ విధాన సౌధ, హెలీపాడ్, నూతన గెస్ట్ హౌస్‌లు మంజూరు చేయించి నిర్మిస్తానన్నారు. అంతే కాకుండా బైపాస్ కూడా త్వరలోనే మంజూరవుతుందన్నారు. తాలూకాలోని రోడ్లన్నింటిని అభివృద్ధి చేస్తామని తాలూకా సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మారెప్ప, పావగడ మున్సిపల్ మాజీ చైర్మన్ శంకర్‌రెడ్డి, కౌన్సిలర్ రాజేష్, నాని, నలగానహల్లి గ్రామ పంచాయితీ అధ్యక్షుడు వెంకటేష్, గృహ మండలి ఏఇఇ ఆలేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ చైతన్య ర్యాలీ



రాజ్యాంగ చైతన్య రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**పావగడ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**
కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భారత రాజ్యాంగ చైతన్య ర్యాలీని పావగడలో శనివారం ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రాజ్యాంగ చైతన్య ర్యాలీ పట్టణంలోని పిడబ్ల్యూడి గెస్ట్ హౌస్ నుంచి ప్రారంభమై మున్సిపాలిటీ వరకు చేరుకుంది. మున్సిపాలిటీ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంపై అందరికీ అవగాహన క ల్పించాలన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో జనాభా, ఆధారంగా వారికి కావాల్సిన హక్కులను కల్పించే విధంగా రచించినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం అందరికీ సంబంధించినదని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూడా అందరివాడని గుర్తు చేశారు. ఈ మధ్య కాలంలోకొన్ని రాజకయీ శక్తుల రాజ్యాంగాన్ని మార్చాలన్న దురుద్దేశ్యంతో ఉన్నారన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ రాజ్యాంగ చైతన్య ర్యాలీ ఈ నెల 23వ తేది వరకు తాలూకాలోని అన్ని గ్రామ పంచాయితీలలోనూ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నవని తెలిపారు. ఈ నెల 26న బెంగుళూరులో బృహత్ సమావేశాన్ని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-2 తహశీల్దార్ మూర్తి, ఈవో జానకిరామ్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ మల్లికార్జున, చీఫ్ ఆఫీసర్ షాంపు, తాలూకాలోని వివిధ శాఖల అధికారులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## చదువు వల్లే పేదరికాన్ని నిర్మూలించ వచ్చు

### - ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున



సమావేశంలో మాట్లాడుతున్న రీజనల్ డైరెక్టర్

**అగళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**
చదువు వల్లే పేదరికాన్ని నిర్మూలించ వచ్చని ఆర్టిసి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున అన్నారు. ఆలూడి గ్రామంలో స్పెయిన్ బృందం పర్యటించింది. గ్రామస్తులు హారతులు పట్టి స్వాగతం పలికారు. వారితో ముఖాముఖిని నిర్వహించారు. ప్రజల ఐక్యత కలిసి మెలిసి ఉండటం గురించి స్పెయిన్ ప్రతినిధులు గ్రామ ప్రజలకు తెలిపారు. అదే విధంగా చదువు ప్రాధాన్యత వివరించారు. రాబోయే రోజుల్లో ఆలూడి గ్రామంలో ప్రజలకు అవసరమైన విద్య, గృహ నిర్మాణాలకు, అభివృద్ధి పనులకు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ ఓబులేసు, స్పెయిన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణీకులకు 'సిద్ధం' సభ తెచ్చిన కష్టాలు..!

**- ఉరవకొండ డిపోలో 46 బస్సులుంటే 37 బస్సులు సిద్ధం సభకు**
**- ప్రధాన రూట్లతోపాటు, గ్రామీణ ప్రాంతాలకు బస్సుల్లేక అవస్థలు**
**- మరో రెండు రోజులపాటు ప్రయాణీకులకు కొనసాగనున్న ఇబ్బందులు**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


బస్సులులేక ఉరవకొండ ఆర్టీసీ ప్రాంగణం ఖాళీగా దర్శనమిస్తున్న దృశ్యం


ప్రాంగణంలో లగేజీలతో దిగాలుగా కూర్చున్న ప్రయాణీకులు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాప్తాడులో నిర్వహిస్తున్న 'సిద్ధం' సభ ఆర్టీసీ ప్రయాణీకులను కష్టాలను తెచ్చిపెట్టింది. సభకు ప్రతి ఆర్టీసీ డిపో నుండి ఉన్న బస్సుల్లో 90 నుంచి 95 శాతం బస్సులను అధికార పార్టీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాల్గొనే సిద్ధ సభకు జన సమీకరణ కోసం తీసుకోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. సిద్ధం సభ 18న ఆదివారం మధ్యాన్నం 3 గంటలకు జరుగనుండగా ఆర్టీసీ అధికారులు శనివారం మధ్యాన్నం నుంచే ఆర్టీసీ బస్సులను ఆయా నియోజకవర్గాల్లోని నాయకులకు అప్పగించేశారు. దీంతో వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించాల్సిన ప్రయాణీకులకు కష్టనష్టాలు తప్పడంలేదు. ఆర్టీసీ అధికారులు బస్టాండ్లలో శనివారం మధ్యాన్నం ఏప రూట్లలో బస్సులను రద్దు చేశారో ప్రకటించడంతో ప్రయాణీకులు ఖంగుతినాల్సి వచ్చింది. ఉరవకొండ ఆర్టీసీ డిపోలో 46 బస్సులుంటే 37 బస్సులను సిద్ధం సభకు జన సమీకరణ కోసం అప్పగించడం విశేషంగా చెప్పాలి. దీంతో ప్రధానమైన అనంతపురం, గుంతకల్లు లాంటి రూట్లలో ఒకటి రెండు మినహా మిగిలిన అన్ని రూట్లలోనూ బస్సులు రద్దు అయ్యాయి. సీయం పాల్గొనే సిద్ధం సభ ఆదివారం సాయంత్రం ముగియనుండగా హాజరైన ప్రజలను తిరిగి వారి గమ్యస్థానాలకు చేర్చి ఎప్పుడో అర్ధరాత్రో లేక సోమవారం ఉదయమో బస్సులు డిపోలకు చేరుకోనున్నాయి. ఈ లెక్కన సోమవారం రోజు కూడా ప్రయాణీకులకు ఈ కష్టాలు తప్పవని ఆర్టీసీ అధికారులే చెబుతున్నారు. మంగళవారం నుండి ప్రయాణీకులకు పూర్తిస్థాయిలో అన్ని రూట్లలో బస్సులు అందుబాటులో ఉంటాయని అంటున్నారు. ఆర్టీసీ ఉన్నఫలంగా బస్సులను రద్దు చేసిన ఫలితంగా శనివారం ఆర్టీసీ బస్టాండుల్లో లగేజీలు, పిల్లాపాపలతో ప్రయాణీకులు గంటల తరబడి పడిగాపులుపడి అతికష్టం మీద ప్రైవేటు వాహనాల్లో వారు అడిగిన చార్జీ చెల్లించి గమ్య స్థానాలకు తరలివెళ్లడం కనిపించింది. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి పాల్గొనే సిద్ధం సభకు ఒక్క అనంతపురం జిల్లా నుండే 300 బస్సులు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి 3,000 బస్సులతోపాటు మరో 3,000 స్కూల్, ప్రైవేటు బస్సులను జన సమీకరణకు వినియోగిస్తున్నట్లు తెలియవచ్చింది. సభల కోసం మొత్తం ప్రజా రవాణా వ్యవస్థనే ఇలా స్తంభింపజేయడం సరైందని కాదని ఆర్టీసీ ప్రయాణీకులు మండిపడుతున్నారు.

# ఎన్నికల నియమావళిని పాటించాలి

**- శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ఎన్నికల నియమావళిని పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణంలోని దేవాంగ కళ్యాణ మండపంలో శనివారం సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా అసెంబ్లీ స్థాయి నోడల్, సెక్టోరియల్, రూట్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ నోడల్, సోక్టోరియల్, రూట్ అధికారులు వారికి కేటాయించిన విధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నిబంధనలు అనుసరించి జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు. శిక్షణా కార్యక్రమంలో తెలియజేసిన అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఎన్నికల కోసం అన్నివిధాలా సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఈవీఎంలు ఏ విధంగా ఉపయోగించాలి, ఇతర అంశాలపై శిక్షకులచే శిక్షణ కొనసాగింది.


హాజరైన నోడల్, సెక్టోరియల్, రూట్, ఫ్లయింగ్ స్కాడ్‌ల అధికారులు

# నేత్రపర్వంగా పర్వతప్ప స్వామి రథోత్సవం

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన వేలాది మంది భక్తులు**
**- కోరికలు తీరడంకోసం కొబ్బరి కాల్చిన భక్తులు**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



తెల్లవారుజామున పర్వతప్ప స్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం, పర్వతప్పస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం మాఘ శుద్ధ అష్టమి శనివారం తెల్లవారుజామున పర్వతప్పస్వామి రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. శుక్రవారం రథసప్తమి రోజునుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున 2 గంటల సమయంలో ప్రత్యేకంగా అలంకరించిన రదజంపై స్వామివారి చిత్రపటం, ఉత్సవమూర్తిని కొలువుదీర్చిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ఊరువాకిలి వద్దనుండి రథోత్సవాన్ని గ్రామానికి దాదాపు కిలోమీటరు దూరంలోవున్న స్వామివారి ఆలయం వరకు లాగి అక్కడ పూజలు నిర్వహించి తిరిగి యధాస్థానానికి చేర్చారు. ఈ సందర్భంగా రాత్రి మొదలు ఉదయం వరకు వందలాదిమంది భక్తులు పర్వతప్ప స్వామివారి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి కోర్కెల తీరాలని కొబ్బరికాల్చి మొక్కులు తీర్చుకొన్నారు. స్వామివారు ప్రజలకు సన్మార్గాన్ని భోదిస్తూ ఈప్రాంతంలో ఎన్నో మహిమలు చూపి ఇక్కడే జీవసమాధి కాగా భక్తులు ఆయనకు ఆలయం నిర్మించి ప్రతి ఏడాది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రాయంపల్లి, నెరమెట్ల, వ్యాసాపురం గ్రామాల ప్రజల ఇలవేల్పుగా కొలవబడుతున్న స్వామివారిని కర్నాటక తదితర ప్రాంతాల వందలాది మంది భక్తులు ఉత్సవాల సందర్భంగా దర్శించుకొని పూజలు నిర్వహించారు. కాగా ఆలయం వద్ద భారీయెత్తున తినుబండారాలు, గాజులు, ఆటవస్తువులు, తదితర దుకాణాలు వెలియగా అవి కొనగోలుదారులతో కిటకిటలాడాయి.

# కన్నుల పండువగా శ్రీవారి ప్రాకారోత్సవం

**- లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


కన్నుల పండువగా జరుగుతున్న శ్రీవారి ప్రాకారోత్సవం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మాఘశుద్ధ అష్టమి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై ఉద్యోగుల ధర్నా

గుత్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


ఉద్యోగులు ధర్నా చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ ఉద్యోగులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ గుత్తి తాలూకా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెడింగ్‌లో వున్న డిఎలు చెల్లించాలని, ఈహెచ్ఎస్ ద్వారా అన్ని వ్యాధులకు చికిత్సలు అందించాలని, 75 సంవత్సరాలు దాటిన పెన్షనర్లకు అదనంగా 15 శాతం పెన్షన్ ఇవ్వాలని, 11వ పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ భారతికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు శ్రీనివాసులు, డాక్టర్ యల్లప్ప, ఇమాంహుసేన్, చంద్ర, అబూబకర్, వెంకటరామిరెడ్డి, దేశాయ్ నాగరాజు, షెక్షావలి, రంగయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తిమ్మప్పస్వామి కళ్యాణోత్సవం

గుత్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


స్వామికి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని బసినేపల్లి గ్రామ శివారులో గుట్టల్లో వెలసిన తిమ్మప్ప స్వామి కళ్యాణోత్సవాన్ని శనివారం ప్రధాన అర్చకులు సుదీంద్రనాథ్, రవిప్రకాష్ రావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి సగంధద్రవ్యాలతో పంచామృభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన చైర్‌పర్సన్

గుత్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ డివిజన్‌లో 3వ వార్డు రామాలయం వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్ వరలక్ష్మియాదవ్‌లు భూమిపూజ చేశారు. ప్రజల సౌకర్యార్థం 5 లక్షల అంచనాతో నిర్మాణం చేపట్టామన్నారు. మౌళిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార క్రమంలో వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు గురుప్రసాద్‌యాదవ్, భీమలింగ, బిఎం బాష, సుధాకర్, కౌన్సిలర్లు నదిముల్లాఫారుక్, వరదరాజులు, తదితరులు పాల్గొన్నారు.

# రైలులో ప్రయాణికుడు మృతి

గుత్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మధ్యప్రదేశ్ నుండి రైలులో ప్రయాణిస్తున్న మనోజ్‌సింగ్ (50) అనే ప్రయాణీకుడు గుండెపోటుతో మృతి చెందాడు. ఇతను లక్నో నుండి పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి మందిరాన్ని సందర్శించేందుకు ప్రయాణిస్తుండగా డోన్ పమీపంలోకి రాగానే గుండెపోటుకు గురయ్యాడు. రైలు గుత్తికి చేరగానే అతన్ని హుటావుటిని రైల్వే ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు వెంకటేష్ నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కారు షోరూంను ప్రారంభించిన ఎంవిఐ

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


షోరూంను ప్రారంభిస్తున్న ఎంవిఐ రాజాబాబు

పట్టణంలోని కొనకొండ్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హుండాయ్ కంపెనీ కారు షోరూంను శనివారం మోటర్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజాబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుండాయ్ కంపెనీ వారు అత్యాధునిక టెక్నాలజీతో పాటు సేఫ్టీసైడ్‌గా కారును రూపొందించడం హర్షనీయమన్నారు. గుంతకల్లులో ఎన్.వరప్రసాదరావు ఈ షోరూంను ఇక్కడ ప్రారంభించడం అభినందనీయమన్నారు. షోరూం యాజమాన్యం వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలను అందించాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ రవిబాబు, అనంతపురం డిజిటల్ మేనేజర్ విజయ్, షోరూం మేనేజర్ కుమార్‌నాయక్, కన్సల్టెంట్ వలిబాష, అనంతపురం షోరూం మేనేజర్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న పశువుల సంత వేలం పాట

గుడిబండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలో ఈ నెల 22న వారపు పశువుల సంత, కూరగాయల సంత, దినసరి బస్టాండ్, పంచాయితీ పరిధిలోని ఐదు షాపింగ్ కాంప్లెక్స్‌లకు స్థానిక సర్పంచు కరుణాకర్ గౌడ్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డి నాగరాజు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల సంతకు 6 లక్షల రూపాయలు, కూరగాయల సంతకు లక్ష రూపాయలు దినసరి బస్టాండ్‌కు 60వేలు, షాపింగ్‌కాంప్లెక్స్‌లకు 10వేల రూపాయలు దరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని, అలాగే పంచాయితీకు ఎలాంటి బకాయిలు ఉండరాదని పంచాయితీ షరతులకు లోబడి వేలం పాట నిర్వహించబడుతుందని ఆసక్తి ఉన్నవారు వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

# అధిక సంఖ్యలో సిద్ధం సభకు తరలి రండి

**- ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి**

మడకశిర టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని రాప్తాడు వద్ద ఆదివారం నిర్వహించే సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మీడియాతో మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గం నుంచి ఆదివారం ఉదయం ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు అభిమానులు రైతులు సిద్ధం సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే ప్రజలు సిద్ధం సభకు వెళ్లడానికి ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. రాప్తాడు సిద్ధం సభకు 10 లక్షల మందికిపైగా హాజరై దేశ చరిత్రలో నిలిచిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిరెడ్డి, కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర, జయరాజ్, శ్రీనివాసులు, అన్సర్, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపిపిలు సత్యనారాయణరెడ్డి, రాధమ్మ, జడ్పిటిసిలు, సుధీర్‌రెడ్డి, ఎంపిటిసిలు సర్పంచులు, కోఆప్షన్ మెంబర్ సైఫుల్లా, జేపీసీ నాయకులు జైరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలన్నదే మా ఉద్దేశ్యం

**- ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు - పరిసర ప్రాంతాల నుంచి సుమారు 200 మంది ప్రజలు ఈ శిభిరంలో సేవలు పొందారు**

రొద్దం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


వైద్య శిభిరంలో మాట్లాడుతున్న ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు

ఏపి ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు సహకారంతో ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో సప్తగిరి ఆసుపత్రి ఉచిత ఆరోగ్య శిభిరమును ప్రభుత్వ ఉన్నత పాఠశాల రొద్దంలో నల్లూరు నాగరాజు మ ఆదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్య శిభిరానికి మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లూరు నాగరాజు మాట్లాడుతూ.. అందరూ ఆరోగ్యంగా ఉంటనే సమాజం భాగుంటుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారన్నారు. చాలా మందికి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలియని పరిస్థితి ఉందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా విపరీతమైన చలిగాలులు విస్తరిస్తుండడంతో చాలా మంది ప్రజలు దగ్గు, జలుబు జ్వరం న్యూమోనియా, గుండె సంబంధిత సమస్యలు కిడ్నీ ఊపిరితిత్తుల సమస్యలు క్యాన్సర్ వ్యాధి మూత్ర పిండ సంబంధిత సమస్య మొదలైన వాటితో బాధపడుతున్నారు. పిల్లలు, వృద్దులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి ఆసుపత్రి వైద్యులు జయవర్ధన్‌గౌడ్, నరేష్ నాగిరెడ్డిపల్లి నాగరాజు, నరసింహులు, ఎమ్మార్పిఎస్ పెద్దన్న కదిరప్ప, ఓబులేసు, బాలు, మాల మహానాడు మండల అధ్యక్షులు ఎం.అంజినప్ప, వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన రఘువీరా..

**- మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు తగునా..?**
**- రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి**

మడకశిర టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న రవిశేఖర్‌రెడ్డి

సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో రాష్ట్రం వచ్చిన్నమవుతుంటే అడ్డుకోవాల్సింది పోయి కేవలం పదవి దాహంతోనే రాష్ట్రం విడిపోవడానికి ప్రధానభూమికగా నిలిచిన మీరా మంత్రి పెద్దిరెడ్డిని విమర్శించడం తగునా అని వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విచ్చిన్నం చేసి కాంగ్రెస్‌ను చేజేతులా ప్రజల నుంచి పార్టీ దూరం కావడానికి చేసుకున్న దానికి, మీ తప్పిదాన్ని కప్పిపుచ్చుకునే యత్నంలో భాగంగా అకారణంగా మంత్రిని విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆది నుంచి వై.ఎస్ఆర్ కుటుంబానికి వెన్నంటే అండగా ఉండి, ఆపద సమయంలో ఆప్తుడిగా నిలిచి అండగా నిలిచింది పెద్దిరెడ్డి అయితే కేవలం రాజకీయ కక్షతో కుట్రకు తెరలేపింది మీరు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కూడా పరిటాల కుటుంబంతో సన్నిహితంగాఉంటూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నీరుగార్చింది మీరు కాదా అలాంటప్పుడు మంత్రి పెద్దిరెడ్డి కాంగ్రెస్ పార్టీనిఖూనీ చేశారని ఆరోపించడం భావ్యం కాదన్నారు. వైఎస్ఆర్ వల్ల రాజకీయంగా లబ్ది పొందిన మీరు ఆ కుటుంబంలోనే రాజకీయ కుట్రకు తెరలేపడం ఎంత వరకు సమంజసమని అన్నారు. పథకం ప్రకారం కేవలం కాంగ్రెస్ పార్టీ చంద్రబాబుతో చేతులుకలిపి వైసీపీని పరోక్షంగా దెబ్బతీయాలన్న కుటిలంలో భాగంగా చంద్రబాబుకు లబ్ది చేకూర్చాలనే ప్రయత్నం తప్ప, పేదవాడి సంక్షేమాన్ని కాంక్షిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని నీరుగార్చడానికి చేస్తున్న ప్రయత్నాలు ప్రజలు విశ్వసించరన్నారు. వివిధ పార్టీల పొత్తు రాజకీయ కుట్రలను ప్రజలు గుర్తెరిగి జరగబోవు ఎన్నికల కదనరంగంలో మరో సంక్షేమ పథకాలు అధ్యుడు, రథసారధి జగన్‌కు అండగా నిలిచి మరోమారు వైకాపాకి బ్యాలెట్ బటన్‌నొక్కి అందలం ఎక్కించాలని హితవు పలికారు.

# దివ్యాంగులకు ఫిజియోథెరఫీ

కనగానపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


దివ్యాందగులకు పరీక్షలు చేస్తున్న ఫిజియోథెరఫీ డాక్టర్ చంద్రకళ

మండలకేంద్రంలోని ఐఇఆర్టి సెంటర్‌లో శనివారం దివ్యాంగుల విద్యార్థులకు ఫిజియోథెరఫి డాక్టర్ చంద్రకళ ఫిజియోథెరఫీ పరీక్షలు నిర్వహించారు. ఇలా చేయడం వల్ల దివ్యాంగుకలు సకలాంగులుగా మాదిరిగా తయారవుతారని వీరికి ప్రతిరోజు వ్యాయామం తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టి సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలి

**- జిల్లాఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి**

కనగానపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


పోలీసులకు సూచనలు చేస్తున్న ఎస్పీ, ఎస్వీ మాధవరెడ్డి

మండలంలో శనివారం జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి పర్యటించారు. నేడు ఆదివారం రాప్తాడులో జరిగే సిద్ధం బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాప్తాడుకు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చేపట్టే చర్యలను పోలీసులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు, ఎస్సై మల్లికార్జునరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు

**అగళి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త** : శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలను నర్సాంబూది, ఆలూరుడి గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. శ్రీ కృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కృష్ణదేవరాయల కుల బాంధవులు, అభిమానులు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. శ్రీ కృష్ణదేవరాయలు ముందు చూపుతో చెరువుల నిర్మాణం, రోడ్ల నిర్మాణాలతోపాటు దేవాలయాలను నిర్మించి ఆదర్శ వంతమైన పాలన అందించారని పాలనను కొనియాడారు.

# 19న సూర్యనారాయణస్వామి ఆలయ హుండీ లెక్కింపు

**- ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ సూర్యనారాయణస్వామి ఆలయ హుండీ లెక్కింపు ఈనెల 19వ తేదీన సోమవారం ఉదయం 11 గంటలకు ఆలయంలో జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్యతెలిపారు. శనివారం ఆయనస్థానిక విలేఖరులతో మాట్లాడుతూ సమీష్టి కృషితో భక్తులకు ఎక్కడా ఎలాంటిఇబ్బందులు లేకుండా ఆలయంలో ఉరవకొండవేడుకలు దిగ్విజయంగా ముగిసాయన్నారు. హుండీ లెక్కింపులో గ్రామస్థులు, భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

# ముఖ్యమంత్రి జగన్ రైతు రుణమాఫీ ప్రకటించాలి

**- 12 స్థానాల్లో వైసీపీను గెలిపించిన ప్రజలకు ఏం చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలి - విలేఖరులతో సీపీఎం పార్టీ ఉరవకొండ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


విలేఖరులతో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా రైతాంగ కష్టాలను గుర్తించి రైతుల అన్నిరకాల రుణాలు మాఫీ చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ గత నెల23న అధికారిక కార్యక్రమం ఆసరాలో పాల్గొనడానికి ఉరవకొండకు రాగా ఆరోజు రైతు రుణమాఫీ ప్రకటిస్తారని రైతులు ఎంతో ఎదురుచూడగా నిరాశే దక్కిందన్నారు. నెల రోజుల వ్యవధిలోనే మరో మారు పార్టీ కార్యక్రమం సిద్ధంలో పాల్గొనడానికి జిల్లాలోని రాప్తాడుకు వస్తున్న జగన్ రైతు మాఫీ ప్రకటించడంతోపాటు కరువు రైతులను ఆదుకోవడానికి వరాలు కురిపిస్తారని రైతాంగం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తోందన్నారు. కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం కరువు సహాయక చర్యలు నేటికీ చేపట్టలేదన్నారు. ఖరీఫ్, రబీ పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి పంట నష్ట పరిహారం, బీమాను కూడా ప్రకటించకపోవడం దారుణమన్నారు.

# 'సిద్ధం' సభకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయండి

**- ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి**

ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

18న ఆదివారం రాప్తాడువద్ద జరిగే 'సిద్ధం' సభకు ఉరవకొండ మండలం నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఉరవకొండ ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు జిల్లాలో నిర్వహిస్తున్న సిద్ధం సభను రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొంటున్నారు. రాప్తాడు వేదికగా ఆయన ఎన్నికల శంఖారావాన్ని పూరించబోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలకు 175 స్థానాలు కైవసం చేసుకోవాలన్న లక్ష్యంతో ఆయన అడుగులు వేస్తున్నారన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ అమలు జరుగని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిందన్నారు. పాలనలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రభుత్వాన్ని ప్రజల ముంగిటకే తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.

# బాబాచిత్రపటాన్ని బహుకరిస్తున్న ట్రస్ట్ సభ్యులు

**ప్రశాంతినిలయంలో అలరించిన చైనీయుల సాంస్కృతిక కార్యక్రమాలు.**

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 17 ప్రభాతవార్త


నృత్యం చేస్తున్న విద్యార్థులు

ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ నభామండపంలో చైనీయుల నూతన సంవత్సర వేడుకలలో భాగంగా రెండవ రోజు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో లావోస్‌లోని సత్యసాయి పాఠశాలకుచెందిన విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఇండోనేషియా,సింగపూర్‌కు చెందిన మిస్టర్ ఎండ్రాజేమాండరిన్ మరియు శ్రీమతిసుష్మ నేతృత్వంలో అద్భుతమైన సంగీతప్రదర్శనను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన చైనీయుల సంప్రదాయంలో జరిగాయి. అనంతరం ట్రస్‌వర్గాలు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి విద్యార్థులు వందాలాది మంది సాయి భక్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడండి

**- గ్రామ,వార్డు సచివాలయాలనోడల్ అధికారి శివరంగ ప్రసాద్**

పట్టపర్తి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

గ్రామ, వార్డు సచివాలయాల్లో సిబ్బంది ఎంతో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి సూచించారు. శనివారం పుట్టపర్తి పంచాయతీ పరిధిలోని 1, 2వ సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సచివాలయ సిబ్బందితో వారి వారి శాఖల విధి నిర్వహణవిధానాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సచివాలయాల ద్వారా 544 దాకా వివిధ రీతులలో పౌరసేవలు అందిస్తున్నామని, రూరల్ పరిధిలో 413, అర్బన్ పరిధిలో 131 సేవల ద్వారా ప్రజలు లబ్ధిపొందుతున్నారన్నారు. అలాగే అర్హులందరికీప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా వారికి సహకరించి పథకాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. సంక్షేమపథకాల లబ్ధిదారుల వివరాలు ప్రదర్శనకు ఉంచాలని, ప్రభుత్వం సచివాలయ సిబ్బంది సేవలను గుర్తించి ప్రత్యేకంగా వారిని వివిధ స్థాయిలలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సచివాలయ వ్యవస్థ పట్టింగా అమలౌతోందని, ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆనంతరం ఆయా సేవలపై ఆరా తీశారు. సచివాలయంలోని అటెండెన్స్, మూమెంట్, స్టాక్‌సర్వీస్, చలానా, ఉచిత సేవలు తదితర రికార్డులను, రిజిష్టర్లను తనిఖీ చేశారు. ప్రత్యక్షనగదు బదిలీ వివరాల పట్టికలను, లబ్ధిదారుల వివరాలను (డిబిటి)ని పరిశీలించారు. కులగణన సర్వేలో భాగంగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న వివరాల్లో కొన్ని తప్పులు ఉన్నాయని, వాటిని సరి చేయాలని సూచించారు. ఇప్పటివరకు 91% కులగణన ప్రక్రియ జరిగిందని, మిగిలిన పనులు కూడా నేటిసాయంత్రంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో అనుమానాలు ఉంటే ఆయా మండల, డివిజన్ స్థాయి అధికారులతో సంప్రదించి వారి ద్వారా అనుమానాలు నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అనిత, సాయిమోహన్, శివశంకర్ రెడ్డి, చంద్రశేఖర్,రాజశేఖర్, వంశీకృష్ణ, కుళ్ళాయమ్మ, వరలక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.


సచివాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న నోడల్ ఆఫీసర్ శివరంగ ప్రసాద్

# క"న్నీటి" "చింత"కుంట

## -దాహంతో కటకట -వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్న గ్రామస్తులు



తాగునీటి సమస్య తీర్చాలని సచివాలయం ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

**పుట్లూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

గత ఏడాది వరుణదేవుడు కరుణించకపోవడంతో రైతన్నలకు పంటలు పండక పోవడం వల్ల తీవ్ర నష్టాలు పాలుకాగా, ఈ ఏడాది తాగునీటి కోసం ముప్పు తిప్పలు పడుతున్నారు ఆ గ్రామస్తులు. వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని చింతకుంట గ్రామం, కందికాపుల బిసికాలనీవాసులు గుక్కెడు నీటి కోసం నానా అగచాట్లు పడాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో పంచాయతీ బోర్లు వున్నా భూగర్భజలాలు అడుగంటిపోవడంతో వాటిలో అరకొరగా నీరు వస్తుండడంతో వ్యవసాయ పనులు, కూలి పనులు వదిలేసి గుక్కెడు నీటి కోసం విద్యుత్ సరఫరా సమయంలో రేయింబవళ్లు అవస్తలు పడాల్సి వస్తోంది. ఇంకా వేసవికాలం ప్రారంభం కాకమునుపే పరిసితి ఇంత దారుణంగా వుంటే మండు వైశాఖ మాసంలో తాగునీటి పరిస్థితి ఎంత తీవ్రంగా వుంటుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామ పంచాయతీలో నిధులు లేకపోవడంతో బోరు బావుల్లో అరకొరగా నీరు వస్తుండడంతో మోటర్ల సమస్య వస్తుండడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మూడేళ్లు సమృద్ధిగా వర్షాలు కురవడంతో భూగర్భజలాలు పెరిగి గ్రామాల్లో తాగునీటి కొరత ఏర్పడలేదు. ప్రస్తుతం గత ఏడాది ప్రకృతి కన్నెర్ర చేయడంతో వర్షాలు కురవక, హెచ్ఎల్సి కెనాల్ ద్వారా చెరువులకు నీరు పూర్తిస్థాయిలో నింపకపోవడంతో తాగునీటి కటకట ఏర్పడింది. గత ప్రభుత్వం తాగునీటికి సమస్య వున్న గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేశారు. ప్రస్తుతం నీటిని సరఫరా చేసేందుకు నిధుల కొరత కారణంగా ప్రభుత్వం వీటిని రద్దు చేసింది. కాగా ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో కరువు మండలాలుగా ప్రకటించిన గ్రామాల్లో కరువు నివారణ చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశాలు వచ్చినప్పటికి మండలంలో తాగునీటి సమస్య ఏర్పడిన గ్రామంలో తక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య లేకుండా తక్షణమే పరిష్కారం చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గాయపడిన వైసిపి నాయకున్ని పరామర్శించిన హర్షవర్ధన్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



గాయపడిన నాగార్జునరెడ్డిని పరామర్శిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

ప్రమాదవశాత్తు కిందపడి గాయపడి తాడిపత్రి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి నాయకుడు నాగార్జునరెడ్డిని శనివారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని తిమ్మేపల్లి గ్రామానికి చెందిన నాగార్జునరెడ్డి ప్రమాదవశాత్తు కిందపడి ప్రభుత్వాసుత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న హర్షవర్ధన్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకుని అతన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో లీలావతి వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిద్ధారెడ్డి గారి చంద్రకళ వర్ధంతిని పురస్కరించుకుని కుమారుడు అశోక్‌కుమార్‌రెడ్డి అన్నదాన కార క్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అశోక్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



రైలు కిందపడి మృతి చెందిన వ్యక్తి

పట్టణ శివారులోని పుట్లూరు రైల్వేగేటు సమీపంలో కొత్త మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి రైలుకిందపడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతునికి 35 నుండి 40 సంవత్సరాల వయసు వుంటుందన్నారు. మృతుని ఒంటిపై తెల్ల అంగీపై ఎరువు రంగుతో అడ్డ నిలువు గీతలు, సిమెంట్ కలర్ లుంగీ ధరించి వున్నాడన్నారు. మృతుని ఆచూకి తెలిసిన వారు రైల్వే పోలీసులను సంప్రదించాలని వారు కోరారు.

## అనాథ పిల్లలకు ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

పట్టణంలోని 34వవార్డులో నివాసం వుంటున్న షేక్‌మహబూబ్, షేక్‌నజియా అనే 5వ తరగతి చదువుతున్న పిల్లలకు పలువురు శనివారం 7 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. షేక్‌మహబూబ్, షేక్‌నజియాల తండ్రి అనారోగ్యంతో గత 9 సంవత్సరాల క్రితం తండ్రి మృతి చెందాడు. సంవత్సరం క్రితం అనారోగ్యంతో తల్లి కూడా మృతి చెందడంతో వారు అమ్మమ్మ షేక్‌బీబీజాన్ వద్ద వుంటున్నారు. వారి అమ్మమ్మ కూడా చాలా పేకరికంలో వుంది. చిన్న అంగడి పెట్టుకుని జీవిస్తున్నారు. టిడిపి కౌన్సిపల్ జింకా లక్ష్మిదేవి, జై గురు రామకృష్ణారెడ్డిల ద్వారా విషయం తెలుసుకున్న టిడిపి నాయకుడు ఉమ్మడి గురుప్రసాద్ సేవా ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి 5 వేల రూపాయలు, జై గురు రామకృష్ణారెడ్డి 2 వేల రూపాయలు మొత్తం 7 వేల రూపాయలను వారి ఇంటి వద్దకు వెళ్లి పిల్లల అమ్మమ్మకు అందచేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకుడు నాగేశ్వర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు హుస్సేన్‌బాష, రంగనాయకులు, గంపిరెడ్డి, మహమ్మద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## తేదేపాను గెలిపించండి - జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



గ్రామంలో పర్యటిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి కోరారు. పెద్దవడూగరు మండలం కాశేపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## వృత్తి విద్యతో నైపుణ్యత పెంపొందుతుంది



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

**పుట్లూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

వృత్తి విద్యతో నైపుణ్యత పెంపొందుతుందని ఏపి మోడల్‌స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఓబులరెడ్డి పేర్కొన్నారు. శనివారం మోడల్‌స్కూల్‌లోని 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు వృత్తి విద్య నైపుణ్యతపై ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వం నుండి సర్టిఫికెట్లను అందచేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎండి ఆరిష్‌అలామ్, బషీర్, అనురాగ్, అస్మా, ఒకేషనల్ ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర ప్రసాద్‌కు డాక్టరేట్ ప్రధానం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మేనేజ్‌మెంట్ విభాగంలోని రిటైర్డ్ ప్రొఫెసర్ ముత్యాల నాయుడు పర్యవేక్షణలో పరిశోధక విద్యార్థి అయిన గొర్తి, రామచంద్ర ప్రసాద్ ఆర్‌పి ఇంప్లికేషన్ ఆన్ చేంజ్ మేనేజ్‌మెంట్ విత్ స్పెషల్ రెఫరెన్స్ టు ఆయిల్ గ్యాస్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా అనే అంశంపై పరిశోధనలు చేశాడు. ఈ సందర్భంగా మేనేజ్‌మెంట్ విభాగంలోని ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, మిత్రులు రామచంద్ర ప్రసాద్‌కు డాక్టరేట్ వచ్చినందుకు అభినందనలు తెలియజేశారు.

## ఫైనల్ చేరిన జెబిఎన్ జట్టు



ఫైనల్ చేరిన జెబిఎన్ జట్టు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

ఫాదర్ ఫెర్రర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా బి గ్రూపు నుండి తాడిపత్రి జెబిఎన్ (సురేష్‌బాబు - కెప్టెన్) టీం 4 పాయింట్లతో ఫైనల్‌కు చేరుకుంది. అదేవిధంగా ఏ గ్రూపు నుండి కదిరి టీం (బాష - కెప్టెన్) ఫైనల్‌కు చేరింది. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించడానికి జెబిఎన్ క్రికెట్ టీం సిద్ధమవుతోంది.

## శ్రీరంగనాథస్వామికి ప్రత్యేకపూజలు

**తాడిపత్రిరూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం రెండవ శనివారం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార క్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

## చిల్లర రాజకీయాలు షురూ..!

**యాడికి(తాడిపత్రి),ఫిబ్రవరి17,ప్రభాతవార్త**



సిద్ధం ఫ్లెక్సీని చించేసిన ఆకతాయిలు

యాడికి మండలం రాయలచెరువులో అప్పుడే చిల్లర రాజకీయాలు ప్రారంభమయ్యాయని, కొందరు చిల్లర వ్యక్తుల ప్రవర్తనతో శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రాడులో జరుగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 'సిద్ధం' సభ సందర్భంగా రాయలచెరువులోని నగరూరు రోడ్డులో వైకాపా అభిమానులు ఏర్పాటు చేసిన ప్రచార ఫ్లెక్సీని కొందరు ఆకతాయిలు శుక్రవారం రాత్రి ధ్వంసం చేశారు. దీనిపై వైకాపా నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసి మరొక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఇటీవల నూతన సచివాలయం వద్ద కూడా అధికార పార్టీ జెండా ఎగురవేశారని ఎవరికీ ఫిర్యాదు చేయకుండా, దానిని తొలగించి ఆ స్థానంలో మరో పార్టీ జెండాను ఎగురవేశారు. గతంలో మేకపోతును మింగిన తాగుబోతులే ఇలాంటి చిల్లర పనులకు పాల్పడి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2019 ఎన్నికల సందర్భంలోనూ వైఎస్ జగన్ రాయలచెరువుకు ప్రచారానికి వచ్చినప్పుడు ఏర్పాటు చేసిన ఆయన ఫ్లెక్సీలను ఓ వస్త్ర దుకాణాదారుడు, ఓ సెలూన్ నిర్వహకుడు, మరి కొందరు ఆకతాయిలు కాల్చివేసిన విషయం విదితమే. రాయలచెరువులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

## రామాలయానికి బీరువా వితరణ



బీరువాను అందచేస్తున్న వినాయక ఉత్సవ కమిటీ

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పాత రామాలయానికి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం బీరువాను రామాలయ కమిటీ సభ్యులు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరయ్య, నాగరాజు శెట్టి, ఆలయ నిర్వాహకులు శ్రీనివాసులురెడ్డి, దివాకర్‌రెడ్డిలకు వితరణగా అందచేశారు. పూజా సామాగ్రి నిల్వ చేసుకునేందుకు, ఇతర వస్తువులను భద్రపరుచుకునేందుకు బీరువాను అంద చేసినట్లు శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆర్/జీ టీం అధ్యక్షులు నరేష్‌బాబు ఉపాధ్యక్షులు అరవింద్ కార్యదర్శి రమణ, ప్రధాన కార్యదర్శి గణేష్; కోశాధికారి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు సతీష్, నారాయణస్వామి, హరిలు తెలిపారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### - డిటిఎఫ్ గౌస్‌లాజమ్

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



నోటీసులు ఇస్తున్న పోలీసులు

ఓట్ ఫర్ ఓపిఎస్ చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా ప్రభుత్వం పోలీసుల ద్వారా నోటీసులు జారీ చేసిందని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని డిమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గౌస్‌లాజమ్ పేర్కొన్నారు. ఏపిసిపిఎస్ఈఏ ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) విజయవాడలో ఓట్ పర్ ఓపిఎస్ కార్యక్రమానికి వెళ్లకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎక్కడికక్కడ నోటీసులు ఇచ్చి భగ్నం చేయడం పిరికిపంద చర్య అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.

## నూతన డిఈఓకు అపుస్మా శుభాకాంక్షలు



డిఇఓకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అపుస్మా నాయకులు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అపుస్మా ఆధ్వర్యంలో శనివారం కలిసి పుష్పగుచ్ఛం అంజదేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలు ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను కూడా డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు డిఇఓ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి, జిల్లా కోశాధికారి ఇక్బాల్ అహ్మద్, గౌరవ అధ్యక్షులునాయుడు, అనంతపురం సిటి ప్రెసిడెంట్ శ్రీనాథ్, కోశాధికారి అన్వర్, నాయకులు మధుసూధన్‌రెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మన్న, రఘునాథ్‌రావు, రామచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



సరుకులు అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని ఏపి పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం వికలాంగులకు నిత్యావసరసరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్‌టిఐ ఫరూక్‌మహమ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు సరుకులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది మంది లబ్దిదారులతో ప్రారంభమైన ఈ కార్యక్రమం సభ్యుల సహకారంతో త్వరలోనే వంద మందికి చేరుతుందన్నారు. తనవంతుగా ఆయన ఒక వికలాంగానికి నెలకు 300 రూపాయల చొప్పున సంవత్సరానికి గాను 3600 రూపాయల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సత్యప్రసాద్‌రెడ్డి, సంఘం కార్యదర్శి అశ్వర్థరెడ్డి, కోశాధికారి వెంకటరామయ్య, గౌరవాధ్యక్షులు లక్ష్మినారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ సంగటి వీరారెడ్డి, సభ్యులు హనుమంతరెడ్డి, నరసింహులు, ఆదినారాయణ, విశ్వభారతి, శకుంతలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్‌ల వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



వాలంటీర్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఉత్తమ సేవలందించిన వాలంటీర్‌లకు సేవ వజ్ర, సేవ రత్న, సేవా మిత్రలతో సనా ్మనించే వందనం కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ వాలంటీర్‌లకు నగదు బహుమతులను అందజేయడంతో పాటు దుశ్శాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా చేయనటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రామాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టి ప్రజాధరణ పొందారన్నారు. కనీవిని ఎరుగుని రీతిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేపట్టి ఈ పథకాలను గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా మరియు వాలంటీర్‌ల ద్వారా ప్రజల ఇంటివద్దకే చేరవేసే విధంగా ప్రణాళికాబద్దంగా అమలుపరుస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 33 సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని, వీటన్నిటిని వాలంటీర్‌ల ద్వారా ప్రజలకు అందజేస్తున్నారని తెలిపారు. ఆనాడు ఏమైతే హామీలు ఇచ్చారో వాటిని తూచా తప్పకుండా అమలుపరుస్తూ ప్రజా నాయకుడిగా పేరొందారన్నారు. ప్రజలకు ఏమి అవసరం వచ్చినా ముందుగా గుర్తొచ్చేది వాలంటీర్‌లేనని అంతటి ప్రాముఖ్యతను జగన్‌మోహన్‌రెడ్డి మీకు కల్పించారన్నారు. ప్రభుత ్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వాలంటీర్‌ల సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రతి ఏడాది కూడా మీ సేవలకు గాను సేవ వజ్ర, సేవా రత్న, సేవ మిత్ర అవార్డులతో సత్కరించుకుటున్నామన్నారు. ఈ అవార్డులను వరుసగా నాలుగవ ఏడాది వాలంటీర్‌లకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ విధమైనటువంటి ప్రోత్సహాన్ని అందజేస్తున్న జగనన్న చేపట్టబోయే ప్రతి కార్యక్రమం కూడా ప్రజల చెంతకు చేరవేడయంలో చురుకుగా పనిచేయాలని తెలుపుతూ వాలంటీర్‌ల తరుపున జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, మండల అధికారులు, సిబ్బంది, జెడ్పిటిసిలు,వైస్ ఎంపిపిలు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, జెసిఎస్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్‌లు,వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వాంటీర్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



మాజీ సర్పంచ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త**

మండల పరిధిలోని గోవిందరాజుపల్లి వాస్తవ్యులు మాజీ సర్పంచ్ శివారెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి వారి ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఒక డాక్టర్‌గా తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు.

## గ్యాస్ సిలిండర్ పేలడంతో కుప్పకూలిన గృహం

### - తృటిలో తప్పిన పెను ప్రమాదం - పరామర్శించిన కందికుంట



కూలిపోయిన గృహాన్ని పరిశీలించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

**నల్లచెరువు, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఉబిచెర్ల గ్రామానికి చెందిన డి.రెడ్డెప్ప గృహం రెండు రోజుల క్రితం రాత్రి గ్యాస్ సిలిండర్ పేలడంతో గృహం కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదం తప్పిందని, ఆరు సంవత్సరాల క్రితం రూ. 15లక్షలు పెట్టి నిర్మించుకున్న ఇల్లు నేలమట్టం కావడంతో రెడ్డెప్ప దంపతులు బోరున విలపించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఘనట జరిగిన గ్రామానికి వెళ్ళి ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడొద్దని, తోడుగా ఉంటామని భరోసా ఇచ్చి ఆ కుటుంబానికి రూ. 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మండల కన్వీనర్ రాజశేఖర్, ఎద్దుల అంజినప్ప,లక్ష్మీపతి నాయుడు, సతీష్‌నాయుడు, నర్సా రెడ్డి, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి పల్లె పరామర్శ



ఆర్థిక సాయం అందచేస్తున్న పల్లె

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మల్లాపల్లి గ్రామానికి చెందిన అజయ్‌కుమార్(20)అనే యువకుడు శనివారం ప్రమాద వశాత్తు అకాల మృత్యవాత పడ్డాడు. పోస్టుమార్టం కొరకు కదిరి ప్రభుత్వ అసుపత్రికి తరలించారన్న విషయం కార్యకర్తలు తెలిపడంతో పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కదిరి ప్రభుత్వ అసుపత్రికి వెళ్లి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి కొంత మేర ఆర్థిక సాయం అందచేశారు. తెలుగుదేశం పార్టీ, తాను మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. పల్లె వెంట స్థానిక టిడిపి నాయకులు ఉన్నారు.

